# గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి



- అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లను మంజూరు చేయాలి
- రైతులకు షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- విషజ్వరాలు ప్రభలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి
- బిజెపి దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్
- బిజేపి జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ ఆధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం
- పాల్గొన్న రాష్ట్ర, జిల్లా, మండల బిజేపి నాయకులు




**కొత్తగూడెం, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని, అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లను మంజూరు చేయాలని, రైతులకు షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామాలు, తండాల్లో విషజ్వరాలు ప్రభలకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని బిజెపి దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గారెంటీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు పింఛన్లను మంజూరు చేయాలని ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామాలలోని ప్రజలు విష జ్వరాల బారిన పడ్డారని, ఈ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయాలని, అదేవిధంగా రైతులకు ఎటువంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రైతు భరోసా కింద రైతులకు కూలీలకు కౌలు రైతులకు పెట్టుబడి సాయం తక్షణమే అమలు చేయాలని వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాజకీయ తీర్మానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానపరిస్తే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దళితులకు గిరిజనులకు అనేక హక్కులు కల్పిస్తూ అనేక పథకాలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు మూడవసారి ప్రధానమంత్రి అయినా నరేంద్ర మోడీ రాబోయే రోజులలో భారతదేశంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్తే రాబోయే 2028 ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపితో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాటిపాముల ఐలయ్య, మడవి రవి, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, గుగులోతు రామ్ చందర్ నాయక్, జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, పోడియం బాలరాజు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, నియోజకవర్గ కన్వీనర్లు, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిపై కూనంనేని ప్రత్యేక నజర్

- రూ.1.36కోట్ల నిధులతో ఆస్పత్రి అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు శ్రీకారం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి ప్రణాళిక
- తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిస్కారానికి అడుగులు పడుతున్నాయి, ఆస్పత్రిపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో రూ.1.36కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన మరమ్మతులకు రూ.38లక్షలు కేటాయించారు. ఆస్పత్రి మరమ్మతులు, డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్, ఐసియు గదుల పూర్తిస్థాయి మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు రూ.50లక్షలు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైనేజి నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ.48లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం కానున్నాయి. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ.48లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మత్తులు, డ్రైనేజి నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు.



## కార్యాలయం ప్రారంభోత్సవానికి పార్టీ శ్రేణులు తరలి రావాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం, ఆగష్టు04(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంపు ఏరియాలో నూతనంగా నిర్మించిన సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్, చంద్ర సత్యనారాయణ, సీత మనోహర్ మెమోరియల్ మీటింగ్ హాల్ ప్రారంభోత్సవాన్ని ఈ నెల ఆరున నిర్వహిస్తున్నామని, పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం చుంచుపల్లి మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావుతోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యాలయం ప్రారంభం సందర్బంగా బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, తోట రాజు, ఎస్ నాగేశ్వరరావు, కృష్ణయ్య, జక్రయ్య, సుధాకర్ రంజీ, ప్రసాద్, సయీద్, భాగం మహేశ్వరావు, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.